క్లుప్తంగా

ఉత్తమ మార్కులతో రికార్డు సృష్టిస్తాం



విద్యార్థులను అభినందిస్తున్న విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

నిజామాబాద్‌రూరల్: ఇంటర్‌లో ప్రతి ఏటా ఉత్తమ మార్కులతో రికార్డు సృష్టిస్తామని ఆల్ ఫోర్స్ కళాశాల అధినేత నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ముబారక్‌నగర్‌లోని కళాశాలలో ఇటీవల ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరంలోనే విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రత్యేక బోధనతో పాటు ప్రణాళికబద్ధంగా విద్యార్థులకు విద్యను అందించినప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ



భూమి పూజ చేస్తున్న ఎంపీడీవో

మోపాల్: మండలంలోని ఒడ్డెరకాలనీ గ్రామ పంచాయతీలో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి గురువారం ఎంపీడీవో రాములు నాయక్ మార్కింగ్ చేపట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామంలో 51 మంది ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారి జాబితాను రూపొందించామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలని, త్వరలోనే మిగతా వారు కూడా పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. అనంతరం జీపీ రికార్డులను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కార్యదర్శికి సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లోల్ల సాయిరెడ్డి, రాములు, రాములు, నర్సింహులు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు


డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్‌లో అద్దె ఇళ్లల్లో కిరాయి ఉంటున్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా డివిజన్ సహాయ కార్యదర్శి సాయాగౌడ్, మండల కార్యదర్శి మురళి కోరారు. గురువారం ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. స్థలం లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించాలని, సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. ఐదు లక్షల ఆర్థికసాయం అందించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఘన్‌పూర్ శివారులో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేయాలని చూస్తున్నారని ఆ స్థలాన్ని కాపాడి పేదలకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో శారద, సంగీత, లక్ష్మి, ముంతాజ్, సమీనా, గంగామణి, రాజమణి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ షాదుల్లా, రామకృష్ణ, ధర్మాగౌడ్, సతీశ్‌రెడ్డి, హరీశ్, సాయినాథ్, మధు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడను ప్రోత్సహించాలి



బాల్కొండ: కబడ్డీ క్రీడను మరింత ప్రోత్సహించాలని కబడ్డీ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు లింగయ్య అన్నారు. గురువారం ముప్కాల్ బాల్కొండలో భూదేవి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం మరింత సహకరించాలన్నారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన క్యాంపుల గురించి చర్చించారు. ప్రధాన కార్యదర్శి గంగాధర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



పెర్కిట్: మగ్గిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని హెచ్‌ఎం హరిత, వీడీసీ సభ్యులు ప్రారంభించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ.. పాఠశాలలో పీఈటీ మధూసూదన్ శిక్షణ లో నిర్వహించే వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరా న్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీడీసీ సభ్యులు టి సుమన్, అశోక్ పాల్గొన్నారు.

ఎ(డ)ల్‌ఆర్‌ఎస్‌..!



- రెగ్యులరైజేషన్‌కు ఆదరణ అంతంతే
- రాయితీ ఇచ్చినా ఆసక్తి చూపని యజమానులు
- వారం రోజుల్లో ముగియనున్న గడువు

నిజామాబాద్ సిటీ: అనుమతిలేని ప్లాట్ల క్రమబద్ధీకరణ గడువు వారం రోజుల్లో ముగియనుంది. ప్రభుత్వం రాయితీ కల్పించినా ఫీజు చెల్లించేందుకు యజమానులు ఆసక్తి చూపడంలేదు. అధికారులు, సిబ్బంది ఫోన్లు చేసి అవగాహన కల్పిస్తున్నా స్పందన అంతంతమాత్రంగానే ఉంటోంది. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో అనుమతిలేని ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్‌ఆర్‌ఎస్)ను అమలు చేస్తోంది. దీనిని 2016లో తొలిసారి ఈ స్కీంను గత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఎల్‌ఆర్‌ఎస్ స్కీంపై ప్రభుత్వం ఫీజులో 25శాతం రాయితీ కల్పించి, ఈ నెల 30 వరకు గడువు విధించింది. దరఖాస్తుల ఆధారంగా రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, పంచాయతీశాఖల అధికారులతో ప్రత్యేక బృందాలు నియమించి సర్వే చేపట్టింది. ఎస్‌ఆర్‌ఎస్ చేసుకునేందుకు జిల్లా కేంద్రంలో మాత్రం యజమానులు ముందుకు రావడం లేదు. ఇప్పటి వరకు బల్దియాకు రూ.31 కోట్ల మేర ఆదాయం వచ్చింది.

బల్దియాలో 33,783 దరఖాస్తులు

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎల్‌ఆర్‌ఎస్ స్కీంకు మొత్తం 33,783 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటి వరకు 23,066 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు వాటికి అనుమతులు మంజూరు చేశారు. వీరిలో 8,572 మంది ఫీజు చెల్లించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి 4,831 మందికి ప్రొసీడింగ్స్ జారీ చేశారు.

ఎల్‌ఆర్‌ఎస్ స్కీంలో ఫీజులో 25 శాతం రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని యజమానులు వినియోగించకోలేదు. గత 24 రోజుల వ్యవధిలో కేవలం 800 మంది మాత్రమే సద్వినియోగం చేసుకున్నారు. మార్చి 31 వరకు రూ. 29.81 కోట్లు ఆదాయం వచ్చింది. ఇప్పటివరకు ఎల్‌ఆర్‌ఎస్ రూపేన బల్దియాకు రూ. 31.66 కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. రూ.87 లక్షల ఆదాయం మాత్రమే గడువు పొడగింపు వల్ల ఆదాయం సమకూరింది.

ఈ నెలాఖరు వరకు అవకాశం



ఎల్‌ఆర్‌ఎస్‌పై ప్రభుత్వం ఇచ్చిన 25శాతం మినహాయింపు రాయితీ గడువును పొడిగించింది. పెంచిన గడువు ఈ నెల 30తో ముగియనుంది. ఇప్పటి వరకు ఈ అవకాశం వినియోగించుకోని వారు సద్వినియోగం చేసుకోవాలి.

– శ్రీనివాస్, ఏసీపీ, టౌన్‌ప్లానింగ్

పహల్గాం మృతులకు నివాళులు



గాంధీచౌక్‌లో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న బీసీ ఉపాధ్యాయ సంఘం నాయకులు



సిరికొండలో కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న జేఏసీ నాయకులు

నిజామాబాద్‌అర్బన్/ సిరికొండ/ డిచ్‌పల్లి/ నిజామాబాద్ రూరల్: జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి ప్రజలు ఘన నివాళులు అర్పించారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో ఉగ్రవాదుల దాడులకు నిరసనగా గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లోని అమర వీరుల స్తూపం దగ్గర ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, రాఘవాపురం గోపాలకృష్ణ, కంచరి రవికుమార్, కొట్టాల రామకృష్ణ, కై రంకొండ బాబు, యు విజయ్ కుమార్, రమణ స్వామి, జె శ్రీనివాస్, శంకర్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. సిరికొండలో జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కొవ్వొత్తులతో ర్యాలీ తీశారు. జేఏసీ నాయకులు బాలయ్య, సాల్మన్, బాబన్న, జనార్దన్, రమేశ్, సాయిరెడ్డి, రాము, ముషీర్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు. డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి)లో గ్రామస్తులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఉగ్రవాదులు పహల్గాంలో చేసిన దాడులను ఖండిస్తున్నట్లు జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద ప్రభుత్వం వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు



ప్రజావేదికలో మాట్లాడుతున్న సాయాగౌడ్

- సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఇన్‌చార్జి డీఆర్డీవో సాయాగౌడ్

నిజామాబాద్ రూరల్: ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని ఇన్‌చార్జి డీఆర్డీవో, జెడ్పీ సీఈవో సాయాగౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం రూరల్ పరిధిలోని గ్రామాల్లో 2024 నుంచి 2025 మార్చి వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. రూరల్ మండలంలోని 19 గ్రామాల్లో ఉపాధి హామీకి సంబంధించిన బిల్లుల దుర్వినియోగంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులకు కూలీలు వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇకపై ఉపాధి హామీ పనుల్లో తేడాలు కనిపిస్తే సహించేది లేదని ఎఫ్ఏలను హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాంనారాయణ, జిల్లా విజిలెన్స్ అధికారి నారాయణ, సోషల్ ఆడిట్ అధికారులు సాయి జ్ఞానేందర్, ప్రదీప్ అన్ని గ్రామాల కార్యదర్శులు, ఎఫ్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

కూలీలకు 200 రోజులు పని కల్పించాలి



మోపాల్‌లో మాట్లాడుతున్న వేల్పూర్ భూమయ్య

మోపాల్: ఉపాధిహామీ కూలీలకు ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని, కూలి రూ.600 చెల్లించాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మోపాల్‌లో ఉపాధి కూలీల పని క్షేత్రాన్ని ఏఐకేఎంఎస్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా భూమయ్య మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. పని ప్రదేశాల్లో కూలీలకు వసతులు కల్పించాలని, కనీసం నీడ, నీటివసతి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి కూలీకి ఉపాధి హామీ జాబ్ కార్డు ఇవ్వాలని, పనులు చేసిన కూలీలకు డబ్బులు సకాలంలో వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. కార్యక్రమంలో అగ్గు చిన్నయ్య, బండమీది నర్సయ్య, అగ్గు ఎర్రన్న, చేగంటి మల్లయ్య పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జిగా శ్రీదేవి



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ న్యాయస్థానంలో సీనియర్ సివిల్ జడ్జిగా శ్రీదేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి కోర్టులో డీఎల్ఎస్ఏ కార్యదర్శిగా విధులు నిర్వహించిన శ్రీదేవి ఆర్మూర్ న్యాయస్థానంలో సీనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. ఆర్మూర్ జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి సరళారాణి, సెకండ్‌క్లాస్ జడ్జి గట్టు గంగాధర్, ఏజీపీ చిన్నారెడ్డి, అడిషనల్ పీపీ ఖాందేశ్ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ సభ్యులు జడ్జి శ్రీదేవికి ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల శ్రీధర్, గటడి ఆనంద్, జెస్సు అనిల్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

నేడు భూభారతి చట్టంపై సదస్సు

ఇందల్వాయి: మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సు ఉంటుందని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ గురువారం తెలిపారు. రైతులు సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

వెకేషన్ బైబిల్ స్కూల్ ప్రారంభం

డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్ సీఎస్ఐ వెస్లీ చర్చి ఆధ్వర్యంలో గురువారం వెకేషన్ బైబిల్ స్కూల్ (వీబీఎస్)ను పాస్టర్ రెవరెండ్ జి దినకర్, రెవరెండ్ ఎం స్టీవెన్, రెవరెండ్ పాస్టర్ బి ప్రవీణ్, సంఘస్తులు నీరడి పద్మారావు ప్రారంభించారు. ఫాస్టర్ దినకర్ మాట్లాడుతూ.. వేసవి సెలవుల్లో పిల్లలకు బైబిల్ పాఠాలు నేర్పేందుకు వీబీఎస్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టి రాజు, ఇందిర ప్రియదర్శిని, ప్రతిమ, దైవకృప తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఇందల్వాయి: మండలంలోనీ గుట్ట కింద తండా, దొనకల్ గ్రామాల్లోని పలు అభివృద్ధి పనులను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి గురువారం ప్రారంభించారు. రూ.20 లక్షల ఉపాధి నిధులతో గుట్ట కింద తండాలో జీపీ భవన నిర్మాణం, రూ.96 లక్షలతో రోడ్డు మరమ్మతు పనులతో పాటు దొనకల్‌లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ధన్ల రాజు, నాయకులు సంతోష్‌రెడ్డి, సుధాకర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

నిజామాబాద్ అర్బన్: సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు గురువారం టీచర్ ఎమ్మెల్సీ కొమురయ్యకు వినతిపత్రం అందజేశారు. సమగ్ర శిక్షలో తాత్కాలిక పద్ధతిపై పనిచేస్తున్న వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

సీనియర్ విద్యార్థులకు జ్ఞాపిక ప్రదానం



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా గురువారం 'రెమినిసెన్స్ –బ్రింగ్ బాక్ యువర్ మెమోరీస్' అనే ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థుల జీవితాన్ని వీడియో రూపంలో జూనియర్ విద్యార్థులు ప్రదర్శించారు. అలాగే సీనియర్ విద్యార్థుల చేతి వేలిముద్రలను జ్ఞాపిక గుర్తుగా జూనియర్లు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రొఫెసర్ సీహెచ్ ఆంజనేయులు, వాణి, మేనేజ్‌మెంట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సెలవులు ప్రకటించాలి



కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ నాయకులు

నిజామాబాద్ సిటీ: జిల్లాలో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్‌కు మే నెలలో వేసవి సెలవులు ప్రకటించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ కోరారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం నూర్జహాన్ మాట్లాడుతూ.. జిల్లాలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, వేడిగాలులు, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే నెల సెలవుగా ప్రకటించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు రిటర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, మినీ టీచర్లకు బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దేవగంగు, స్వర్ణ, మంగమ్మ శివరాజమ్మ, రాజ్యలక్ష్మి, విజయ, గోదావరి, ప్రమీల, జ్యోతి, లక్ష్మి, వాణి, సునీత పాల్గొన్నారు.

వీర వనితల చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి



ఎమ్మెల్సీ కొమురయ్య, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణను శాలువాతో సన్మానిస్తున్న సభ్యులు

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ అర్బన్: దేశానికి ఎమర్జెన్సీ చీకటి పాలన విధించిన ఇందిరా గాంధీ చరిత్రను కాకుండా అహల్యాబాయి, ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమ్మ లాంటి వీరవనితల చరిత్రను మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. గురువారం తపస్ ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘంలో నిర్వహించిన అహల్యాబాయి హోల్కర్ శతాబ్ది జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హిందూ దేవాలయాల పునర్నిర్మాణానికి ఆధ్యాత్మిక సేవా రంగాల్లో మహిళలను చైతన్యం చేయడంలో అహల్యా దేవి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల మారణకాండ ఎంతో కలిచివేసిందన్నారు.

బాధితులకు అండగా కేంద్ర ప్రభుత్వం నిలుస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కొమురయ్య మాట్లాడుతూ.. అహల్యాబాయిని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు హనుమంత రావు, ప్రధాన కార్యదర్శి సురేశ్, జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి బద్రీనాథ్, డీఈవో అశోక్, రెంజర్ల నరేశ్, రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారితో రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లి బీఆర్‌ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోపు వెంకన్న కొన్ని రోజుల క్రితం కాంగ్రెస్‌లో చేరారు. గురువారం రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో తిరిగి సొంత గూటికి చేరారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి ఆ పార్టీలో చేరిన వారు తిరిగి బీఆర్‌ఎస్‌లో చేరడానికి ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. గోపు వెంకన్న మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరి తప్పు చేశానని ఇకపై బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతానని తెలిపారు. వెంకన్నతో పాటు పార్టీలో చేరిన వారిలో వినోద్ గౌడ్, గంగాధర్, సత్యనారాయణ ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి లక్ష్మీనర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఒడ్డం నర్సయ్య పాల్గొన్నారు.

పెన్షనర్ల ధర్నాను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న హైదరాబాద్‌లో నిర్వహించే పెన్షనర్ల మహా ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్–రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె రామ్మోహన్‌రావు కోరారు. గురువారం నాందేవ్‌వాడలోని పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, పీఆర్సీని 60 శాతంతో ఫిట్‌మెంట్‌ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసమే మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మదన్మోహన్, హనుమాన్లు, నరేందర్, హమీదుద్దీన్, లావు వీరయ్య, దీన సుజనా, లక్ష్మీనారాయణ, లింగయ్య, బాబాగౌడ్, భట్టి గంగాధర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నీరడి లక్ష్మణ్‌కు డాక్టరేట్

నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రానికి చెందిన నీరడి లక్ష్మణ్‌కు డాక్టరేట్ లభించింది. ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 26న డాక్టరేట్‌ను అందజేయనున్నారు. సోషల్, పొలిటికల్ సర్వీస్‌లో సేవలు అందించడం గాను డాక్టరేట్ లభించింది.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,800	వెండి(కిలో)	1,03,000
22 క్యారెట్స్	90,280		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	80
బెండకాయ	35	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	80	దోసకాయ	12	24
దొండకాయ	25	50	ఆలుగడ్డ	25	50
జెర్మినుకాయ	100	150	గోజగడ్డ	12	24
కాకరకాయ	35	60	గోబిపువ్వు	35	60
వంకాయ	20	40	బీట్‌రూట్	20	40
పాలకూర	15	30	కరివేపాకు	60	100
మెంతికూర	70	100	చామగడ్డ	60	80
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	50	80	మామిడికాయ	20	40

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 జింఖానా(తెలుగు)-11.00, 4.40, 7.40, 10.30
- అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి(తెలుగు)-1.40
- స్క్రీన్-2 సారంగపాణి జాతకం(తెలుగు)- 10.40, 1.30, 4.30, 7.30, 10.30
- స్క్రీన్-3 చౌర్యపాఠం(తెలుగు)-11.0
- సూర్యపేట జంక్షన్(తెలుగు)-4.40, 10.20
- అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి(తెలుగు)-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 సారంగపాణి జాతకం(తెలుగు)- 10.40, 1.30, 4.20, 7.10, 10.00
- స్క్రీన్-2 శివశంభో(తెలుగు)-11.10
- జింఖానా(తెలుగు)-10.40
- స్క్రీన్-3 జింఖానా(తెలుగు)-11.25, 7.25 చౌర్యపాఠం(తెలుగు)- 2.20
- స్క్రీన్ -4 ఏటీసీసీ ఓ యునివర్సల్ బ్యాచ్‌లర్ -11.25 అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి(తెలుగు)-2.00 సోదరా(తెలుగు)-7.35 సూర్యపేట జంక్షన్(తెలుగు)-10.25

- లలితామహల్ సారంగపాణి జాతకం (తెలుగు)
- దేవి జింఖానా(తెలుగు)-11.00 2.00
- అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి (తెలుగు)- 6.00 10.00
- నటరాజ్ సూర్యాపేట్ జంక్షన్ (హిందీ)
- విజయ్ మ్యాడ్ స్క్వేర్ (తెలుగు)